
శెట్టిపాలెంలో మహిళా ఉద్యోగులను సన్మానిస్తున్న మల్లేష్‌గౌడ్

## మహిళా సాధికారతే లక్ష్యం

వేములపల్లి : మహిళా సాధికారతే లక్ష్యంగా మహిళలందరూ అన్ని రంగాల్లో పురోగమించాలని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు కట్టా మల్లేష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రంగాల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను ఆయన శాలువాలతో సన్మానించి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మజ్జిగపు పద్మ, పీఏసీఎస్ చైర్మన్ శేఖర్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ గోపాల్‌రావు, శ్రీనివాస్, సైదులు, నాగలక్ష్మీ, మట్టమ్మ, సంధ్య, సోమమ్మ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఏఎస్పీ మౌనిక

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

దేవరకొండ : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని దేవరకొండ ఏఎస్పీ మౌనిక అన్నారు. శుక్రవారం పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని డివిజన్ పరిధిలోని 100మంది మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు పురుషులతో అన్ని రంగాల్లో సమానంగా రాణిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గుడిపల్లి తహసీల్దార్ సుహా సిని, ఎంపీడీఓ పద్మ, ఇరుగు శ్రీరాములు, భాస్కర్‌గౌడ్, శ్రీనివాస్, సంతోష్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, వినోద్, అంకం శ్రీనివాస్, గణేష్ పాల్గొన్నారు.



## క్లుప్తంగా

### నిందితుడిని కఠినంగా శిక్షించాలి

మిర్యాలగూడ అర్బన్ : జగిత్యాల జిల్లాలో ఆశా వర్కర్‌పై అత్యాచారం చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు దామరచర్ల మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి భైరం దయానంద్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు జయమ్మ , ఆశా వర్కర్లు పద్మ, సుజాత, ఇందిరా, ఉమా, శ్రీదేవి, తులసి, విజయ, రమణకుమారి, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

### ధ్యానంతో ఒత్తిడి తగ్గుతుంది

తిరుమలగిరి(నాగార్జునసాగర్): ధ్యానంతో మానసిక ఒత్తిడి తగ్గుతుందని, అనంతమైన శక్తి మూలాన్ని గుర్తించటంలో సహాయ పడే ఒక నైపుణ్యమని ఎంఈఓ కె. శ్రీనివాస్ అన్నారు. నాగార్జునసాగర్ ధ్యాన పిరమిడ్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో ధ్యాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ధ్యాన పిరమిడ్ మాస్టర్‌లు సతీష్, పుష్ప, ఉపాధ్యాయులు సరోజినిదేవి, భాను, వినయ్‌కుమార్, పాల్గొన్నారు.

### ఇటుక బట్టీలు తొలగించాలని రాస్తారోకో

చింతపల్లి : మండలం పరిధిలోని నసర్లపల్లి వద్ద ఇటుక బట్టీలు తొలగించాలని హైదరాబాద్ నాగార్జునసాగర్ రాష్ట్ర రహదారిపై శుక్రవారం గ్రామస్తులు రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సుమతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకటయ్య, శ్రీకాంత్, శ్రీను, శివ, విష్ణు, రవి పాల్గొన్నారు.

### బావిలో జారి పడి యువకుడు మృతి


దుర్గారావు (ఫైల్)

అడవిదేవులపల్లి: ప్రమాదవశాత్తు బావిలో పడి యువకుడు మృతిచెందాడు. ఈ ఘటన అడవిదేవులపల్లి మండల కేంద్రంలో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అడవిదేవులపల్లి మండల కేంద్రానికి చెందిన శీలం నర్సయ్య తన కుమారులు వెంకటేశ్వర్లు, దుర్గారావుతో కలిసి జొన్న చేనుకు నీరు పెట్టేందుకు వెళ్లారు. పెద్ద కుమారుడు వెంకటేశ్వర్లు జొన్న చేనుకు నీరు పెడుతుండగా.. చిన్న కుమారుడు దుర్గారావు(20) సమీపంలోని బావి వద్ద బోరు మోటారు కింద స్నానం చేస్తున్నాడు. ఈ క్రమంలో దుర్గారావు కాలు జారి బావిలో పడిపోయాడు. పెద్ద శబ్దం రావడంతో తండ్రి నర్సయ్య, అన్న వెంకటేశ్వర్లు బావి వద్దకు వచ్చారు. దుర్గారావు బావిలో మునిగిపోవడంతో బావిలో నుంచి బోరు ద్వారా నీటిని తోడించగా.. అప్పటికే దుర్గారావు మృతిచెందడంతో మృతదేహాన్ని బావిలో నుంచి బయటకు తీశారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడి తండ్రి నర్సయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### చెట్లు తొలగించాలి

మిర్యాలగూడ అర్బన్ : మిర్యాలగూడ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వెనుక నుంచి ప్రవహించే పెద్దమోరీ (డ్రైయినేజీ)లో చెట్లు విపరీతంగా పెరిగాయిన ఏళ్ల తరబడి కాల్వను శుభ్రం చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని తక్షణమే చెట్లను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఎం సీపీఐయూ ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దమోరి వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వస్కుల మట్టయ్య, పార్టీ నాయకులు సైదమ్మ, కాశి, ఇమానియల్, చింటు, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పచ్చళ్ల తయారీలో ‘విజయ’ం

- స్వయం ఉపాధి పొందుతున్న పల్లాటి విజయ
- హైటెక్ సిటీ ఎగ్జిబిషన్‌లో స్టాల్‌ను సందర్శించి ప్రశంసించిన గవర్నర్

నల్లగొండ టూటౌన్ : ఆమె చేసిన పచ్చడి ఒక్కసారి తింటే చాలు నోరూరించుకుంటూ మళ్లీమళ్లీ తినాలనిపిస్తుంది. ఆమె చేసిన మాంసాహార పచ్చళ్లు, కూరలు తిన్నారంటే ఎక్కడ ఉన్నా సరే.. మరోసారి వెతుక్కుంటూ రావాల్సిందే. మాంసాహార పచ్చళ్లతో నల్లగొండ పట్టణంలోని బోయవాడకు చెందిన పల్లాటి విజయ ఫేమస్ అయ్యారు. తనకున్న అనుభవంతో మూడేళ్లుగా విజయ కుక్కింగ్ పేరుతో బోయవాడలో దుకాణం నిర్వహిస్తూ స్వయం ఉపాధి పొందుతున్నారు. విజయ వద్ద మటన్, చికెన్, వివిధ రకాల చేప పచ్చళ్లు పెట్టించుకుని చాలామంది విదేశాల్లో ఉన్న తమ పిల్లలకు పంపుతుంటారు. జిల్లా కేంద్రంతోపాటు చుట్టుపక్కల మండలాలకు చెందినవారు సైతం విజయ వద్దకు వచ్చి పచ్చళ్లు పెట్టించుకుంటున్నారు. నల్లగొండలో పనిచేసి బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్లిన ఉన్నతాధికారులు, పోలీస్ ఆఫీసర్లు సైతం ఇక్కడి నుంచే పచ్చళ్లు తీసుకుపోతుండడం విశేషం. విజయ పెట్టే పచ్చళ్లు ఒక సంవత్సరం పాటు నిల్వ ఉంటుండడంతో ఫేమస్ అయ్యారు.


పచ్చళ్లు తయారు చేస్తున్న పల్లాటి విజయ

**వీ హబ్ వద్ద ప్రత్యేక శిక్షణ..**

పొదుపు సంఘాల మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలని ప్రభుత్వం అప్పుడప్పుడు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తుంటుంది. ఈ క్రమంలో వీ హబ్ ఆధ్వర్యంలో ఇచ్చే ప్రత్యేక శిక్షణకు విజయను ఎంపిక చేశారు. ఆరు నెలలపాటు నిర్వహించిన శిక్షణ ఇటీవల పూర్తి చేసుకుంది. శిక్షణలో ప్రావీణ్యం సాధించడంతో వీ హబ్ వారు ల్యాబ్ సర్టిఫికెట్‌తోపాటు యూట్యూబ్ ఛానెల్, వెబ్‌సైట్ లోగో రూపొందించి ఇవ్వాలని నిర్ణయించారు. వీ హబ్ వారు ల్యాబ్ సర్టిఫికెట్ ఇవ్వగానే విజయ నేరుగా విదేశాలకు పచ్చళ్లు సరఫరా చేసుకునే వెసులుబాటు లభిస్తుంది. కాగా ఇటీవల హైటెక్ సిటీలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌లో విజయ పెట్టిన స్టాల్‌కు అపూర్వ స్పందన లభించింది. విజయ స్టాల్‌ను గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సందర్శించి శభాష్ అని కితాబిచ్చారు.


హైటెక్ సిటీలోని ఎగ్జిబిషన్‌లో విజయ పెట్టిన స్టాల్‌ను పరిశీలిస్తున్న గవర్నర్, ఐటీ మంత్రి(ఫైల్)

# వేసవిలో నీటి ఎద్దడిని నివారించండి

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి

మిర్యాలగూడ టౌన్ : వేసవిలో నీటి ఎద్దడి నివారించి, తాగునీరు సరఫరా చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన మున్సిపల్ సిబ్బంది సమావేశంలో మాట్లాడారు. త్రిపురారం మండలం పెద్దదేవులపల్లి రిజర్వాయర్ వద్ద ఏమైనా మరమ్మతులు ఉంటే వాటిని తక్షణమే రిపేర్లు చేయించాలని అధికారులను ఆదేశించారు. వేసవి తీవ్రంగా ఉన్నప్పుడు రిపేర్లు రాకుండా చూసుకోవాలన్నారు. ప్రస్తుతం అమృత్ పథకం కింద మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మాణంలో ఉన్నందున వాటిని వేగవంతంగా పూర్తి చేసి తాగు నీటిని అందించాలన్నారు. వీధిలైట్లు, పారిశుద్ధ్య వ్యవస్థపై ప్రత్యేక దృష్టిని సారించాలన్నారు. అదే విధంగా మున్సిపాలిటీకి చాలా మంది కొత్త ఉద్యోగ సిబ్బందితో పాటు వార్డు ఆఫీసర్లు కూడా వచ్చినందున మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఉద్యోగులందరూ సమన్వయంతో పనిచేస్తే మంచి అభివృద్ధి పథంలో ఉంటామన్నారు. వార్డు ఆఫీసర్లు వార్డుల్లోకి వెళ్లినప్పుడు ప్రజా సమస్యలతో పాటు వార్డుల్లో పనిచేస్తున్న జవాన్లు, పారిశుద్ధ్య కార్మికులతో పాటు అన్ని విధాలుగా అన్నింటిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అదే విధంగా ఈనెల 31వ తేది వరకు అన్ని రకాల పన్నుల వసూళ్లను పూర్తి చేసేందుకు కృషి చే యాలన్నారు. పన్నుల వసూళ్లల్లో చాల వెనుకబడిపోయామని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులు సాగర్ రోడ్డులో అనప్పి విధాలుగా శుభ్రంగా ఉంచే విధంగా చూడాలన్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాట్లాడుతూ మిర్యాలగూడ మున్సిపాలిటీలో ఆస్తి పన్నులు, నీటి పన్నుల వసూళ్లల్లో చాలా వెనుకబడిపోయామని, ప్రతి ఒక్కరూ పన్నుల వసూళ్లపైనే ప్రత్యేక దృష్టిని సారించాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్, మున్సిపల్ డీఈఈ వెంకన్న, టీపీఓ సోమయ్య, ఆర్‌ఓ జ్ఞానేశ్వరీ, శానిటరీఈ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ ఉన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

## ఫౌండేషన్ సేవలు అభినందనీయం


వైద్యశిబిరంలో వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మారుమూల గ్రామాల్లో ప్రజలకు సేవలు అందించేందుకు ‘మేము సైతం మీకోసం’ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. ‘మేము సైతం మీకోసం’ ఫౌండేష్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని బోయగూడెం గ్రామంలో మలక్‌పేట యశోద, శ్రీలక్ష్మీ డెంటల్, లయన్స్ ఐ ఆస్పత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురష్కరించుకుని మహిళలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కట్టెబోయిన శివకుమార్, నాయకులు అల్లిపెద్దిరాజు, ఫౌండేషన్ ఆర్గనైజర్ ధనలక్ష్మీ, మాజీ సర్పంచ్ కృష్ణప్రసాద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

హాలియా : అనుముల మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన నిరుపేద పోలపల్లి చిన లింగయ్య( హామాలి మేస్త్రీ) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో పోలపల్లి చిన లింగయ్య కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గ్రామానికి చెందిన ఉడ్తూరు అంజిరెడ్డి గుర్తించారు. ఉడ్తూరి అంజిరెడ్డి తన సెల్ ద్వారా వాట్సాప్ గ్రూపులో పెట్టి గ్రామస్తుల నుంచి రూ. 90వేలు విరాళాలు సేకరించారు. అదే విధంగా పోలపల్లి చిన లింగయ్య కుటుంబాన్ని ఆదుకునేందుకు గ్రామంలో రెండు సమభావన సంఘాల ద్వారా రూ. 10వేలు విరాళాలు సేకరించారు. గ్రామస్తుల ద్వారా సేకరించిన రూ. లక్షను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మానందరెడ్డి, అంజిరెడ్డి, ఏపీఎం కళావతి, సీసీ నరసింహచారి, కృష్ణారెడ్డి, సురేష్, ఏసు, కొండలు, నరేష్, సైదమ్మ, లలిత, మంగమ్మ, సామ్రాజ్యం, సలోని, దేవకమ్మ, శశికళ, జయమ్మ, ఉన్నారు.

**కార్మికుడికి చేయూత**

ఎట్టణంలోని మూడో వార్డుకు చెందిన హమాలి బలరాం కాలుకు ఇటీవల శస్త్ర చికిత్స జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఎన్‌సీఎం ఫౌండేషన్ చైర్మన్ డీఈ నల్లగొండ ఆంజనేయులు శుక్రవారం పట్టణంలోని బాధిత నివాసానికి వెళ్లి బలరాంను పరామర్శించారు. తన ఫౌండేషన్ ద్వారా డీఈ ఆంజనేయులు బాధిత కుటుంబానికి రూ. 10 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు బండి హరిబాబు, కోట్ల మధు, పొట్టిపాక కళ్యాణ్, ఇరుగంటి శోభన్, సాయి, యేసు తదితరులు పాల్గొన్నారు.


బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్న గ్రామస్తులు

## ‘సాగరమాత’ మహోత్సవాలు ప్రారంభం


దీపాలంకరణలో సాగర్‌మాత ఆలయ ప్రాంగణం

నాగార్జునసాగర్: శాంతి, ప్రేమ, కరుణ, వాత్సల్యాలు భక్తులకు ప్రసాదించాలని సాగరమాత విచారణ గురువు జోసఫ్ బాలసాగర్ ప్రార్థించారు. సాగర్ తీరంలో శుక్రవారం సాగరమాత మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. సమిష్టి దివ్యబలి పూజ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. సాగరమాత మహోత్సవాల సందర్భంగా ఆలయాలను, జపమాల క్షేత్రాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. రాత్రి కళాకారుల బృందం యేసేబు చరిత్ర బుర్రకథ, ధనవంతుడు బీద లాజరు బైబిల్ నాటకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాగర మాత విచారణ గురువులు పామిశెట్టి జోసఫ్, బాలసాగర్, గోపు జోసఫ్, తంబి అన్నెం, గోపు జోసఫ్, మరియదాసు పాల్గొన్నారు. లాంచీస్టేషన్ సెంటర్ నుంచి సాగరమాత దేవాలయం వరకు రోడ్డుకు ఇరువైపులా తినుబండారాల దుకాణాలు, ఫ్యాన్సీ షాపులు, ఆటబొమ్మల షాపులు వెలిశాయి. సాగర మాత ఆలయ ప్రాంగణంలో చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన జెయింట్‌వీల్, రంగుల రాట్నాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# మహిళా సాధికారతతోనే దేశ పురోగతి

హాలియా : మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని చల్మారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ప్రకాష్ అన్నారు. అంతర్జాతీయ మహిళల దినోత్సవం సందర్భంగా శుక్రవారం అనుముల మండలంలోని చల్మారెడ్డిగూడెం ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, షర్ఫోద్దీన్, శ్రీనివాస్, సీఆర్పీ శ్రీను తదితరులు ఉన్నారు.

మిర్యాలగూడ టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం సికింద్రాబాద్‌లోని పరేడ్ మైదానంలో ఈనెల 8న ప్రతిష్టాత్మకంగా నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ కోరారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ రిపోర్స్ పర్సన్ల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. శనివారం ఉదయం ఎన్‌ఎస్పీ క్యాంపు నుంచి రెండు బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆర్పీలు, స్వయం సహాయ సంఘాలు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో మెప్మా టీఎంసీ బక్కయ్య ఉన్నారు.

**మహిళా టీచర్లకు సన్మానం**

పెద్దవూర : మండలంలోని కొత్తగూడెం ప్రాథమిక పాఠశాల, మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను అంతర్జాతీయ మహిళా దినో త్సవం సందర్భంగా శుక్రవారం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువాలు, పూలమాలలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తరి రాములు, చంద్రమణి, రూపారెడ్డి, జానమ్మ, అలివేలు, పాల్గొన్నారు.


పెద్దవూర : జెడ్పీహెచ్‌ఎస్‌లో టీచర్లను సన్మానిస్తున్న ఎంఈఓ రాములు

త్రిపురారం : సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మహిళలను గౌరవించుకోవలని త్రిపురారం మండల వైద్యాధికారి డాక్టర్ శంకర్‌నాయక్ అన్నారు. శుక్రవారం మహిళా దినోత్సవాన్ని పురస్కరిచుకొని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యసిబ్బంది, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్‌నాయక్ మాట్లాడారు. అనంతరం వైద్యస్బింది సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ మాతంగి వెంకటయ్య, గోపాల్ రెడ్డి, కమలమ్మ, నళిని కాంత్, ఏఎస్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


హాలియా : మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న తోటి ఉపాధ్యాయులు

**ఎస్‌బీఐ ఆధ్వర్యంలో**

నాగార్జునసాగర్ : అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా శుక్రవారం నాగార్జున సాగర్‌లోని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ఆవరణలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ అశోక్‌కుమార్ మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా సాగర్ బ్రాంచ్ పరిధిలోని సమభావన సంఘాలకు చెందిన లబ్ధిదారులకు రూ.40లక్షల రుణాలను అందజేసినట్లు తెలిపారు. అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ ఆధ్వర్యంలో ఖాతాదారులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ రామునాయక్, సూపర్‌వైజర్ కమలమ్మ, అసిస్టెంట్ గంగాబాయి ఉన్నారు.

## ముంగర జాషువా సేవలు చిరస్మరణీయం

నాగార్జునసాగర్ : ముంగర జాషువ ప్రముఖ సాహిత్యవేత్త, తాత్విక వ్యాసకర్తగా,పద్యకవిగా,రసరేఖ మాసపత్రిక సంపాదకులుగా అందించిన సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం జాషువా సంస్మరణ సభకు ప్రముఖులు హాజరై మాట్లాడారు. నాగార్జునసాగర్ చీఫ్ ఇంజనీర్ కార్యాలయంలో 40ఏళ్లు సమర్థంతంగా పనిచేశారన్నారు.అక్షర తపస్విగా మౌనమునిలా సాగర్‌లో గీతిక సంస్థను స్థాపించి ఘనంగా సాహిత్యకార్యాక్రమాలు నిర్వహించారని తెలిపారు. అనంతరం జాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కవి సరికొండ నరసింహరాజు సమన్వయకర్తగా వ్యవహరించగా, ఈ కార్యక్రమంలో సాహితివేత్తలు లింగం వీరభద్రకవి, సంజీవి వేనేపల్లి పాండురంగారావు, ఎన్‌టీపీఏ సతీశ్‌బాబు, టీఎస్‌జీఓ అధ్యక్షులు జానపాటి రాములు, తిరుమలగిరి(సాగర్) మండలం ఎంఈఓ శ్రీనివాస్, సమతాప్రసాద్, ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్దన్న ప్రతాప్, అంగలకుర్తి విద్యాసాగర్ జాషువాలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కవి సరికొండ నరసింహరాజు

## హత్య కేసులో మహిళకు జైలు

మిర్యాలగూడ టౌన్ : హత్య కేసులో మహిళ నిందితురాలైన దామరచర్ల మండల కేంద్రానికి చెందిన మాచర్ల సరస్వతిపై నేరం రుజువు కావడంతో ఆమెకు జీవితఖైదీతో పాటు రూ.500 జరిమానా విధిస్తూ ఐదో అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి జి. వేణు శుక్రవారం తీర్పునిచ్చారు. వివరాల్లోకి వెళ్లితే.. 2018 ఆగస్టు 27న దామరచర్ల మండలం తాళ్లవీరప్పగూడెం గ్రామానికి చెందిన తాళ్లవీరప్పగూడెం గ్రామానికి చెందిన రాయికింది సాంబశివరావు అలియాస్ శివ అనే వ్యక్తి మద్యం మత్తులో నిందితురాలైన మాచర్ల సరస్వతి ఇంటి వద్దకు వెళ్లి అప్పుగా ఇచ్చిన డబ్బుల ఇవ్వమని అడిగాడు. దీంతో ఇరువురు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఆ సమయంలో సాంబశివరావుకు ఇవ్వాల్సిన డబ్బులను ఎగ్గొటాలనే సదుద్దేశంతో ఇంటి నుంచి వెళ్లిపో అని నెట్టివేసింది. దీంతో కిందపడిపోయిన సాంబశివరావుపై ఇదే అదునుగా తీసుకున్న మాచర్ల సరస్వతి కర్రతో దాడి చేయడంతో తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య రాయికింది సంధ్య వాడపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ నగేష్ కేసు నమోదు చేశారు. అనంతరం దర్యాప్తు చేసి చార్జీషీట్‌ను కోర్టులో దాఖలు చేయగా ఈ కేసును పూర్తి స్థాయిలో విచారించిన న్యాయమూర్తి నిందితురాలిపై నేరం రుజువు కావడంతో ఈ శిక్షను విధిస్తూ తీర్పును ఇచ్చారు. ప్రాసిక్యూషన్ తరుపున ఇన్‌చార్జ్ అడిషినల్ పీపీ జి. వెంకటరమణరెడ్డి వాదించగా కోర్టు పీసీ యూనిస్, జానకిరాములు ప్రాసిక్యూషన్‌కు సహకరించారు.

## ఎస్ఎల్‌బీసీని పూర్తి చేస్తాం

కొండమల్లేపల్లి : ఎన్ని అడ్డంకులు ఎదురైన ఎస్ఎల్‌బీసీని పూర్తి చేస్తామని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని స్థానిక సాగర్ రోడ్డులోని వ్యవసాయ సబ్ మార్కెట్ యార్డ్‌లో వేరుశనగ, కందుల కొనుగోళ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో నిధులు కేటాయించకపోవడంతోనే ఈ దుస్థితి నెలకొందన్నారు. రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, నాయకులు ఉట్కూరి వేమన్ రెడ్డి, సిరాజ్‌ఖాన్, ఆలంపల్లి నర్సింహ్మ, పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, మేకల శ్రీనివాస్‌యాదవ్, కుంభం శ్రీనివాస్‌గౌడ్, యుగంధర్‌రెడ్డి, లాలునాయక్, తదితరులు పాల్గొన్నారు.

## వేతనాలు చెల్లించాలి

త్రిపురారం : గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు తక్షణమే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీ నారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో నిడమనూరు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట కార్మికులతో కలిసి ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీను, గురువయ్య పాల్గొన్నారు.

## ఇసుకకు అనుమతులివ్వాలి

దేవరకొండ : రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ఉపయోగించే ఇసుకకు అనుమతులు ఇవ్వాలని శ్రీరామ తాపీ కార్మిక సంఘం దేవరకొండ అధ్యక్షుడు సిరమోని రాములు యాదవ్ కోరారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఆన్‌లైన్ ద్వారా అందించే ఇసుకను ప్రస్తుతం నిలిపివేయడంతో భవన నిర్మాణ రంగంలో పనిచేసే రోజువారి కూలీలకు పనులు దొరకక పోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నెల రోజులకు పైగా ఇసుక ఆగి పోవడంతో మేస్త్రీలకు, కూలీలకు పనులు లేక అవస్థలు పడుతున్నారన్నారు. ఈ సమావేశంలో శ్రీను, జింకల మధు, వాసు, శేఖర్, యాదయ్య తదితరులున్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం


గుర్రంపోడు : నడికూడ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులతో విద్యార్థులు


అడవిదేవులపల్లి : ప్రాథమిక పాఠశాలలో..


డిండి : నిజాంనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో..


తిరుమలగిరి (నాగార్జునసాగర్) : అల్వాల ప్రాథమికోన్నత పాఠశాలలో..


త్రిపురారం : పాథమికోన్నత పాఠశాలలో..


వేములపల్లి : కామేపల్లి ప్రాథమిక పాఠశాలలో..


